


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,20 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు


# విద్యార్థులకు ఆహారం తాజాగా అందించాలి





## – ఐటీడీఏ పివో స్మరన్ రాజ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆహార పదార్థాలు తాజాగా తయారుచేసి అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. మారేడుమిల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుక్రవారం పరిశీలించారు. ముందుగా గిరిజన సంక్షేమ శాఖ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.ఈసందర్భంగా ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు.విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది బాలబాలికల ఉన్నది,అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీస్త్రీలు ఉన్నదిప్రాజెక్ట్అధికారి ఆరా తీశారు.అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో విద్యపై దృష్టి పెట్టే విధంగా ప్రోత్సహించాలని పివో అన్నారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఎంతమంది ఇన్ పేషెంట్లు

- తరువాయి 2లో..

# వికాస ఆధ్వర్యంలో - సెప్టెంబర్ 20న జాబ్ మేళా

## -కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్ న్యూస్ :** "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ శనివారంఉదయం 9.30 గంటలకురాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని "వికాస కార్యాలయం" (బొమ్మూరు హార్లిక్స్‌ఫ్యాక్టరీ ఎదురుగా) లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.ఈ మేళాలో డెల్టా హాస్పిటల్స్‌లో జి.ఎన్.ఎం,నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్,ఐసాన్ ఎక్స్పిరియెన్సెస్ కంపెనీలో టెలిసేల్స్ రిప్రజెంటేటివ్, డెక్కన్ కెమికల్స్‌లో ట్రైనీ (ప్రొడక్షన్&మెకానికల్ మెయింటెనెన్స్) ,అలాగే ఇసుజు, వియాష్ లైఫ్ సైన్సెస్, జె.కె.ఫిన్నర్, హ్యూండాయ్ మోబిస్ కంపెనీల్లోటెక్నీషియన్ పోస్టులు,ఫాక్స్కాన్‌కంపెనీలో మొబైల్ ఆపరేటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీఎస్సి నర్సింగ్, ఎంఎల్టీ, జిఎన్ఎం, బీటెక్

- తరువాయి 2లో..

# ఎంపీ పురందేశ్వరి చొరవతో అక్టోబర్ 1 నుంచి రాజమండ్రి-తిరుపతి విమాన సర్వీసు

## -ఏపిడి ఎన్‌కె.శ్రీకాంత్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి విమానాశ్రయం నుంచి దేశంలోని ప్రధాన నగరాలకు ఇప్పటికే నడుస్తున్న విమాన సర్వీసులకు తోడు,త్వరలో తిరుపతికి కూడా నేరుగా విమాన సర్వీసులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషి ఫలితంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి రాజమండ్రి-తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం అవుతున్నట్టు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎన్.కె.శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారానికి మూడు రోజులు ఈ సర్వీసు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఏటీఆర్ 72 విమానం తిరుపతి నుంచి ఉదయం 7.40 గంటలకు బయలుదేరి రాజమండ్రి ఉదయం 9.25కి చేరుతుందన్నారు.

- తరువాయి 2లో..

# ముఖ్యమంత్రికు అసెంబ్లీలో ధన్యవాదాలు తెలియజేసిన

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** అమరావతిలోని అసెంబ్లీలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూమాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి అతి కీలకమైన అంశం ఇరిగేషన్ ప్రాజెక్టులు అని రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులకు 97 వేల కోట్లు అవసరమని ఆ నిధులు సమకూర్చి పూర్తి చేయగల సమర్థత,సత్తా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఆయన నాయకత్వంలో పోలవరం ప్రాజెక్టు అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయగలిగామని మా నియోజకవర్గంలో తాళ్లూరు లిఫ్ట్ పూర్తిగా పైప్ లైన్లు పాడవడంతో ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబుకి,జగన్ రెడ్డికి వ్యత్యాసం ఇదేనని మళ్లీకూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత తాళ్లూరు లిఫ్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు

- తరువాయి 2లో..

# కూటమి ప్రభుత్వంతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి

- ఎమ్మెల్యే చొరవతో మార్కెట్ యార్డ్‌కు స్థల పరిశీలన
- మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో మార్కెట్ యార్డ్ కొరకు స్థలాన్ని స్థానిక మండల ప్రెసిడెంట్, ఏపీ ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, గ్రామ సర్పంచ్ రమణితదితర టిడిపి శ్రేణులులతో కలిసి పరిశీలించారు. మండలానికి చెందిన లక్ష్మణరావు రంపచోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఏపీఐఐసీ డైరెక్టర్ మండల పార్టీ ప్రెసిడెంట్ గొల్లపూడి పెద్దిరాజు రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి,రాజవొమ్మంగి మార్కెట్ యార్డ్ డెవలప్మెంట్ కోసం ఒక వినతి పత్రాన్ని కలెక్టర్ కు, ఎమ్మెల్యేమిరియాల శిరీష భాస్కర్ కు అలానే మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావుకు ఇచ్చినట్లు పెద్దిరాజు విలేకర్లకు

- తరువాయి 2లో..

# శ్రీ సత్యదేవుని సన్నిధిలో జగద్గురు విశ్వ ప్రసన్న తీర్థ స్వామిజీ



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడజిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం విశ్వ ప్రసన్న తీర్థ స్వామి జగద్గురు మద్వాచారి మఠ మహాసంస్థానం ఉడిపి తేజ పరమఠం మరియు అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్టి శ్రీసత్యదేవుని సన్నిధికి విచ్చేశారు. ముందుగా దేవస్థానం ఈవో అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి,అమ్మవారిని దర్శించుకుని

- తరువాయి 2లో..

# ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వస్త్‌నారీ-స్వసక్త్ పరివార్ అభియాన్

**– పాల్గొన్న డిసిసిబి ఛైర్మన్**




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు శుక్రవారం ఆసుపత్రి ప్రదాన వైద్యురాలు డా.ఆర్.ఉమ మహేశ్వరి ఆధ్వర్యంలో స్వస్త్ నారీ – స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా.ఎల్.రాజ్‌కుమార్, డా.సుబ్రహ్మణ్యేశ్వరరావు, డా.మానస, వైద్య సిబ్బంది హెడ్ సిస్టర్ రమాదేవి, కమలకుమారి, చలపతి, పద్మజ, రాజా, జగపతి, పాల్గొన్నారు.

## గంజాయి రవాణపై రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక తనిఖీలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దిశా నిర్దేశంలో ఈగల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఉత్తర్వులపై ఆపరేషన్ విజయంలో భాగంగా గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణలో ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఒరిస్సా ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రతి రైలులో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఆధ్వర్యంలో పోలీసులు,ఈగల్ డిపార్ట్మెంట్, ఆర్.పి.ఎఫ్,జి.ఆర్.పి పోలీస్‌లు సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈగల్ టీం ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు.ఈ తనిఖీలను ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నుల బకాయిలు చెల్లించాలి : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దులకు తీసుకుని సకాలంలో అద్ది చెల్లించని వారు వెంటనే చెల్లించాలని లేనియెడల షాపులకు తాళాలు వేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. అలాగే ఇంటి పన్నులు, కుళాయి చార్జీలు వసూళ్లలో భాగంగా బకాయి గల కుళాయిలుతొలగించు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక 9వ వార్డు నందలి బకాయి గల ఆస్తి కుళాయి తొలగించ డమైనదని తెలిపారు. ఇందు మూలంగా ఆస్తి పన్ను చెల్లింపు దారులు వారు చెలించవలసిన ఇంటి కుళాయి చార్జీలు వెంటనే స్థానిక వార్డు సచివాలయ కేంద్రములు లేక మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి రసీదు పొందవలసింది గా ఆయన కోరారు.

## పిల్లల పోషణ పై అంగన్వాడీ కేంద్రంలో ప్రతిజ్ఞ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని వేముల దీవి గ్రామం కాపుల కొడప అంగన్వాడీ కేంద్రంలో పిల్లల పోషణ పై తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. మొగల్తూరు ఐసిడిఎస్ సీడీపీఓ ఊర్మిళ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఊర్మిల మాట్లాడుతూ సమతుల ఆహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని, తీసుకునే ఆహారంలో ఆయిల్, షుగర్, సాల్ట్ చాలా తక్కువగా వాడి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పిల్లలకు ఆహారం అందించడంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని ఆమె సూచించారు. సూపర్వైజర్ సి హెచ్ దుర్గా భవాని తదితరులు అవగాహనా కల్పించారు.

## తక్కువ పెట్టుబడితో వ్యవసాయంతో ఎక్కువ లాభాలు

**– పొలంబడిలో రైతులకు సూచనలు చేస్తోన్న ముత్యాలరావు**



**కామవరపుకోట,మేజర్ న్యూస్** వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించాలని మండల వ్యవసాయాధికారి ముత్యాలరావు తెలిపారు.శుక్రవారం మండలంలోని రావికంపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో ప్రస్తుతం రైతులు వరి సాగు వ్యవసాయంలో అధికంగా పురుగుమందులు వినియోగిస్తున్నారని.. దీంతో పెట్టుబడి ఎక్కువ అవుతోందని ఆయన తెలిపారు.వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకుంటే నికర ఆదాయం పెరుగుతుందని, రైతులు ముఖ్యంగా పురుగుమందులు ఎరువులు వినియోగంలో మోతాదు మేరకు, అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. వరి వ్యవసాయంలో మిత్ర పురుగులను సంరక్షించుకోవడం ద్వారా పురుగు మందుల ఖర్చును తగ్గించుకోవచ్చని ప్రయోగాత్మకంగా రైతులకు చూపించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల నియామకం ద్వారా వైసిపి మరింత అభివృద్ధి

**– ఎంపీపీ మైలా బత్తుల సోనీ**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ పార్టీ గ్రామ కమిటీల నియామకం ద్వారా మరింత అభివృద్ధి కావాలని, పార్టీలో చురుగ్గా పనిచేసే వారికి, యువతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎంపీపీ మైలా బత్తుల సోనీ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని సీతారాంపురం నార్త్ పంచాయతీలో వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు నూతన కమిటీ నియామకం జరిగింది.ఈ కార్యక్రమానికి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ సోనీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పాలక మండల్ సభ్యులు పిడి రాజు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న వారిని కూడా పరిగణలోకి తీసుకుని కమిటీలను నియామకం జరుగుతున్నట్లు తెలిపారు. యువత ఎక్కువమంది కూటమి ప్రభుత్వ విధానాలపై విసిగిపోయి వైసీపీ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని ఉంగరాల రమేష్ నాయుడు అన్నారు. యువజన, ఇతర అనుబంధ కమిటీలను ఈ సందర్భంగా నియమిం చారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చిన మిల్లి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొంగ మోహనరావు, పులపర్తి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆహారం తాజాగా అందించాలి

మొదటిపేజి తరువాయి

ఉన్నది, అదేవిధంగా ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా వివిధరకాలవ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటు లో ఉంచాలన్నారు. ఎవరైనా జ్వరాలతో ఆసుపత్రికివస్తే వెంటనే స్పందించి వారికి వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధులకు మందులు అందజేయాలని ఆయన అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం, మండలపరిషత్ కార్యాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలిం చారు.ఈ కార్యాలయాల్లో ఎంతమంది అధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆరాతీసి దస్త్రాలను పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరై ప్రజలకుమెరుగైనసేవలు అందించాల న్నారు.ముందు గా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలిసి ప్రాజెక్ట్ అధికారి భోజనం చేసి,నాణ్యత పరిశీలించారు.ప్రాజెక్ట్ అధికారి వెంట తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో మడకం రత్నకుమారి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రికు అసెంబ్లీలో ధన్యవాదాలు తెలియజేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

మొదటిపేజి తరువాయి

52 కోట్ల కేటాయించి క్యాబినెట్ ఆమోదం చేయించి వర్క్ ఆర్డర్ కూడా ఇప్పించారని మల్లవరం ఎత్తిపోతల పథకానికి 140 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం చేయించినందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ వెంటనే ఆ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించగా మార్కెట్ కమిటీ కార్యదర్శి కృష్ణమోహన్ గురువారంరాజవొమ్మంగి లో మార్కెట్ స్థలాన్ని సందర్శించి తక్షణమే ఇక్కడ మార్కెట్ యార్డ్ డెవలప్మెంట్ కి అవసరమైన నిధులు కేటాయించి తొందరలోనే ఇక్కడ పూర్తి స్థాయి మార్కెట్ యార్డ్ ను డెవలప్ చేయడానికి కావలసిన షెడ్ లు ఇతర భవనాలు వసతులు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ కు స్థానిక కూటమి శ్రేణులు, రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలానే మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, ఏపీ ఐఐసి డైరెక్టర్ పెద్దిరాజు, సర్పంచ్ రమణి లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల సత్తిబాబు,ముప్పన మోహన్,జెట్టి మధు,వరద సత్తిబాబు,అద్దేపల్లి చిన్నా రావు,ఇతర కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## వికాస ఆధ్వర్యంలో - సెప్టెంబర్ 20న జాబ్ మేళా

మొదటిపేజి తరువాయి

ఉత్తీర్ణులైన, 35ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులు అన్నారు.ఎంపికైన వారికి నెలకు రూ.12,000/-నుండి రూ.20,000/-వరకు వేతనం,అదనంగా ఇన్సెంటివ్స్,భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల ప్రకారం అందజేయబడతాయి. ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరు కావాలనీ వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే..లచ్చా రావు కోరారు. మరిన్ని వివరాలకోసం: 7799376333 లేదావెబ్‌సైట్: www.vikasajobs. com ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలనీ తెలియ చేశారు.

## ఎంపీ పురందేశ్వరి చొరవతో అక్టోబర్ 1 నుంచి రాజమండ్రి- తిరుపతి విమాన సర్వీసు

మొదటిపేజి తరువాయి

తిరిగి రాజమండ్రి నుంచి ఉదయం 9.50 గంటలకు బయలుదేరి ఉ.11.15కి తిరుపతి చేరుకుంటుంది. ఈ సర్వీసు ప్రారంభానికి కావాల్సిన ఏర్పాట్ల కోసం ఎయిర్‌లైన్స్ బృందం త్వరలో రాజమండ్రి విమానాశ్రయానికి రానున్నదని శ్రీకాంత్ వెల్లడించారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో జగద్గురు విశ్వ ప్రసన్న తీర్థ స్వామిజీ

మొదటిపేజి తరువాయి

ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనానంతరం వేదపండితులు వేదఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నెల్లిపాక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని సేవ పక్షోత్సవంలో భాగంగా బిజెపి ఎటపాక మండల అధ్యక్షులు నలజల శ్యాం ప్రసాద్, యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నెల్లిపాక ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో డాక్టర్ దుర్గాప్రసాద్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం సారథ్యంలో రక్తదాన శిబిరాని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రక్తం దానం చేస్తే,మరొకరి ప్రాణం కాపాడిన వాళ్ళు అవుతామని, రక్తం చేయడం వల్ల కొత్త రక్తం వచ్చి ఆరోగ్యంగా ఉంటామని వారు తెలియజేశారు.అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని, యుగ పురుషుడైన ప్రపంచ నేత భారతదేశ్యానికి ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్న, మన దేశానికి రక్షణ రంగం ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నటువంటి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.రక్తదానం చేయడం వల్ల వచ్చే లాభాలు, మరొకరి ప్రాణం కాపాడగలం అని,యువత ఆలోచించి అవగాహన కల్పించుకొని, రక్తదానం చేయాలని వారు యువతని కోరారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు, ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, పెనుబల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు తుర్రం అశోక్, నాంపల్లి రమేష్, రెడ్డి రవి కుమార్, కోర్స.రామకృష్ణ, ఆస్పత్రి సిబ్బంది కె.రమణ, డి. శ్రీనివాసరావు, కె. భాస్కర్, సత్యవాణి, తెలంగాణ మెడికల్ ఆఫీసర్ రమేష్ చంద్ర ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు ఇర్పా ఆది, నర్సులు మరియు నెల్లిపాక పిహెసి స్టాఫ్ నర్స్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** మండల తహసిల్దార్ కార్యాలయాలలో పనిచేయుచున్న వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షురాలు తుర్రం చింతాలమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వీఆర్ఏలు నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షురాలు తుర్రం చింతాలమ్మ మాట్లాడుతూ వివిధ రెవిన్యూ కార్యాలయాలలో పనిచేయుచున్న వీఆర్ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, అర్హులైనవారికి అటెండర్, వాచ్మెన్గా ప్రమోషన్ కల్పించాలని, వృద్ధాప్యంలో ఉన్న వీఆర్ఏల తరపున పనిచేయుచున్నవారికి వీఆర్ఏలుగా పర్మినెంట్ చేయాలన్నారు. వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని స్థానిక తహసిల్దారు బాలాజీ, డిప్యూటీ తహసిల్దార్ జిలానీకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 20వ తేదీ శనివారం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో డివిజన్ పరిధిలోని వీఆర్ఏలు అందరూ కలిసి నిరాహార దీక్ష చేసి సబ్ కలెక్టర్కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈనెల 22వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జిల్లా పరిధిలోని వీఆర్ఏలు అందరు కలిసి నిరాహారదీక్ష చేసి తమ డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కి అందజేయడం జరుగుతుందన్నారు. నిరాహార దీక్ష కార్యక్రమంలో బి.హర్షవర్ధన్, అన్నిక బాపనమ్మ, పి.దేవమణి, కారం మల్లమ్మ, ఎస్.అనురాధ, కుంజం పోచమ్మ, కొనుతూరి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధికి తోడ్పడిన సానా సతీష్ బాబు ఫౌండేషన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కష్టంగా ఉంది ఆదుకోండి అని అడగాలే గాని లేదని కాదని అనకుండా తన ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అవసరం ఉన్నవాళ్లకి ఆదుకోవడంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ముందుంటుందని మరొకసారి రుజువు చేసింది...తన జీవనోపాధి కోసం తొట్టి రిక్షా అవసరమని బొచ్చు నూకరాజు విజ్ఞప్తి చేయగా, సానా సతీష్ బాబు ఫౌండేషన్ తక్షణమే స్పందించింది. ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే నూకరాజు జీవనోపాధి ఆగిపోకుండా తొట్టి రిక్షా ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం కాకినాడలోని హరీష్ స్పోర్ట్స్ వద్ద చైర్మన్ తలాటం హరీష్ నాయకుల సమక్షంలో రిక్షాను నూకరాజుకు అందజేశారు.ఈ సందర్భంగా 33వ డివిజన్ జనసేన నాయకుడు అట్ల సత్యనారాయణ మాట్లాడుతూ నూకరాజు తొట్టి రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే పాత రిక్షా పాడైపోవడంతో జీవనోపాధి దెబ్బతింది. కొత్త తొట్టిరిక్షా కోసం ఆయన విజ్ఞప్తి చేయగా, ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి సహాయం అందించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్లీ, ఎం.కోటేశ్వరరావు, ఎస్.నాగేశ్వరావు, జిమ్ శ్రీను, సతీష్, స్పోర్ట్స్ శ్రీను, మురళి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు 1.5 విలువ గల సామాగ్రి అందజేసిన ఐడిబిఐ




ఆత్రేయపురం,మేజర్న్యూస్ : మండలంలోని వద్దిపర్రు మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ 1.5లక్షల విలువ గల ఆర్వో ప్లాంట్ బీరువాలు, టేబుల్స్ కుర్చీలు వంటి సామాగ్రిని ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ వి.ప్రణం కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పార్వతికి అందజేశారు. బ్యాంకు వారికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో రావులపాలెం బ్యాంక్ మేనేజర్డి.షణ్ముఖ్,భారత్రాజు,రామకృష్ణరాజు, ఎమ్.చంద్రకళ ,జి.నాగరాజు,కె.వి.రావు,జి.నాగేశ్వరావు,ఎమ్.దేవకుమార్ పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి కోర్టు,
కాకినాడ
ఐ.ఎ.నెం.947/25
ఎ.ఎస్.ఎస్.ఆర్. : 5856/2023

Between:
కేసిబోయిన అప్పలరాజు - పిటిషనరు
మరియు
కొమలి మహేశ్వరరావు @ మహేశ్ వగైరాలు
- రెస్పాండెంట్సు
R1: కొమలి మహేశ్వరరావు @ మహేశ్
S/o పట్టాభిరామారావు.
డోర్ నెం. : 7-412/1. గోకవరం రోడ్డు. జగ్గంపేట

నోటీసు

కోర్టువారి ఆదేశము ప్రకారం 1వ ప్రతివాది అయిన మీరు కోర్టు నోటీసులు స్వీకరించుటకు నిరాకరించుచున్నారు గావున పై నెంబరు కేసు వాయిదా 23-9-25 ఉదయం 10.30 గంటలకు మీరు కుద్దున గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరములు కోర్టువారికి తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో సదరు కేసు విచారించి తీర్మానము చేయబడును.

ఇట్లు
కె. జాన్ జోసఫ్
అడ్వకేటు


# వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు





ఆత్రేయపురం,మేజర్న్యూస్ : కోనసీమతిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ప్రభుత్వం నూతనంగా నియమించిన వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు అన్నారు. ఆయన శుక్రవారం తొలిసారిగా స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగినందున తధానుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధికారులతో కలిసి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా 50 వసతి గదులు డార్మెటరీ రూములు ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనంలో సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణానికి పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారు ముందుకు వచ్చారని చెప్పారు. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారిని డబల్ లైన్గా రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల పది నుండి 20 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లుచెప్పారు.నూతనంగాదేవస్థానంచైర్మన్గా నియమితులైనందున పలువురు నియోజకవర్గస్థాయి కూటమి నాయకులు ఆయనను పూలమాలలతో అభినందించారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు తదితరులు ఉన్నారు.

# నేటి విద్యా విధానంతో అద్భుతాలు సాధ్యం - శ్యామ్



కాకినాడ,మేజర్‌న్యూస్ : నేటి విద్యా విధానాన్ని సకాలంలో వినియోగించుకోవడం ద్వారా అద్భుతాలను సృష్టించడానికి విద్యార్థులకు ఎంతో వీలు ఉంటుందని శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత జి.శ్యామ్ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో శ్యామ్‌ను సమావేశానికి ధర్మారెడ్డి పరిచయం చేశారు. విద్యా పోకడలు – పరిణామాలు అంశంపై శ్యామ్ ప్రసంగించారు. శ్యామును రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి నేతృత్వంలో బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ప్రస్తుత విద్యా విధానంలో అందుబాటులో ఉన్న అన్ని విషయాలను గ్రహించడమే కాక వాటిని సద్వినియం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడం ద్వారా వ్యక్తిగతంగా వారి జీవితాలతోపాటు సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని శ్యామ్ చెప్పారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను యువతీయువకులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను పొందడమే కాక కుటుంబాలకు మంచి పేరు తీసుకొస్తున్నారని శ్యామ్ అన్నారు. తమ సంస్థ స్థాపించి సిల్వర్ జూబ్లీ చేసుకున్న సందర్భంగా ఇటీవల విడుదలైన ఫలితాలలో అద్భుత విజయాలను నమోదు చేసి తెలుగు రాష్ట్రాలలో సంస్థకు మంచి గుర్తింపు పేరు తీసుకువచ్చారని దానితోపాటు విద్యార్థులకు తమ తమ జీవితాలలో అనుకున్న లక్ష్యాలను సాధించామన్న ఆత్మ తృప్తి పొందారని శ్యామ్ చెప్పారు. విద్యార్థి దశలో కష్టించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఫలితాలను అందుకోగలరని విశ్లేషించారు. పోటీ పరీక్షలలో పాల్గొంటున్న విద్యార్థులకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందివ్వడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడమే కాక విద్యార్థుల పట్ల ప్రత్యేకతలు తీసుకున్నామని, దానివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లలో సుమారు 6,733 మందికి ఉద్యోగాలు వచ్చాయని శ్యామ్ చెప్పారు. యువత దశలో ఉన్న విద్యార్థులు వారి ఆలోచన విధానం విద్య పైన మరియు శిక్షణ పైన ఉండాలన్నదే తమ అభిప్రాయమని అందుకోసం రోజుకి 8 గంటలపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన చెప్పారు. నేడు విద్యార్థులలో నైతిక విలువలు పూర్తిగా కనుమరుగవుతుందని ఆందోళన చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విజయం నేర్పించాలన్న భావన ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో మంచి మార్పు వచ్చినప్పుడు సమాజానికి కూడా ఎంతో మేలు చేకూర్తుంది అన్న అభిప్రాయాన్ని శ్యామ్ వ్యక్తం చేశారు. బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి శ్యామ్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. ఏటా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తూ సమాజానికి ఎంతో సహాయం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, కోశాధికారి ఉదయ చక్రవర్తితో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# సబ్జిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేసిన లేఖర్లు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ ను నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ ఆర్.శ్రీలక్ష్మి కు వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ప్రైమ్ 2.0లో రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో క్రయ, విక్రయదారుల డేటా సబ్‌మిట్‌లో ఓటీపీల్లో వస్తున్న ఇబందులను తెలిపారు. ఆన్లైన్ సబ్‌మిట్‌లో ఓటీపీతో సంబంధం లేకుండా మాన్యూవల్ గా చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆధార్ ఓటీపీ లు రాక క్రయ విక్రయదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పలువురు లేఖర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘ గౌరవ అధ్యక్షులు గుంటు ఫణిప్రసాద్, ప్రెసిడెంట్ జిన్నూరి సురేష్, వెణుతురుపల్లి సుబ్బు, పందిరి హరి, గుమ్మళ్ళ నరేష్, దుర్గేష్, దస్తావేజు లేఖర్ల కన్వినర్ మట్టపర్తి రాము, కడలి సత్యనారాయణ, సిహెచ్ వెంకట రామయ్య, వీరవల్లిపాలెం భూషణం, బొర్రా వెంకటేశ్వరరావు, యల్లమిల్లి, బుజ్జి, పృథ్వీ శ్రీవు, సిరిపల్లె మూర్తి, గుప్పి, సుబ్బయ్య, కె.మహేష్, చిన్ని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా నూతన విద్యుత్ లైన్ పనులను పూర్తి చేయాలి



**– సూపర్డెంట్ ఇంజనీర్ ప్రసాద్‌రావు**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** త్వరితగతిన విద్యుత్ లైన్ పనులను పూర్తి చెయ్యాలి అని సూపర్నెంట్ ఇంజనీర్ ప్రసాద్‌రావు గుత్తేదారుకు సూచించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో కొన్ని గ్రామాలు వర్షం కాలంలో వరదల కారణంగా చీకటిమయంలో వుంటున్నాయి. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దాంతో మండల పరిధిలో వున్నా మురుమూరు నుంచి తోటపల్లి గ్రామం వరకు నూతన విద్యుత్ లైన్‌ను మంజురు చేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్‌ను టీడీపీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూపర్డెంట్ ఇంజనీర్ (ఏఎస్సి) ప్రసాద్ రావు, డిఇ గబ్రేయల్, ఏడి సుదీర్ బాబు, ఏఇ సూరిబాబు, జెఇ పరుశురాం, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, విద్యుత్ లైన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని గుత్తేధారుకు సూచించారు. ఈ సందర్బంగా సూపర్డెంట్ ఇంజనీర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ముంపు గ్రామాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుంది అని, ముఖ్యంగా వరదల సమయంలో విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం ఏర్పడదు అని, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రాజీ పడేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం లైన్ మేన్ దేవేందర్, జెయల్ యం.వీరబాబు, జెయల్ యం.రాజబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ జన్మదిన వేడుక

**– శుభాకాంక్షలు తెలిపిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ పుట్టినరోజు వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు కూటమి పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ప్రవీణ్‌ను దుస్సాలువాతో సత్కరించి, కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ ప్రవీణ్ విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు గొల్లపల్లి కృష్ణ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య పనులు నిర్వహణలో అలసత్వం వహించరాదు

**– డిఎల్‌పిఓ ఎం.బాలామణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పారిశుద్య పనులు నిర్వహణలో అలసత్వం వహించరాదని పెద్దాపురం డివిజనల్ పంచాయతీ అధికారిణి ఎం.బాలామణి అన్నారు. మెరుగైన పారిశుద్య నిర్వహణలో భాగంగా తడి–పొడిచెత్త వేరు చేయడంపై డివిజన్ పరిధిలోని కిర్లంపూడి మండలం, గోనేడ గ్రామంలో శుక్రవారం పారిశుద్య పనుల నిర్వహణను డిఎల్‌పిఓ ఎం.బాలామణి పరిశీలించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పనులు ఆమె పరిశీలించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైన్లు, మెయిన్‌రోడ్లులను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని, ఆమె తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. గ్రామంలో పలు వీధులలో డిఎల్‌పిఓ ఎం.బాలామణి తిరిగి చెత్త సేకరణ, ఎస్‌డబ్లూపి షెడ్‌ను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ, పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

## శృంగార వల్లభ స్వామి సన్నిధిలో ఎంపిడిఓ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ శుక్రవారం మండలంలోని తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి సేవా కేంద్రాలు ప్రారంభం





**– ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆది కర్మయోగి సేవా కేంద్రాలలో వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొనే విధంగా కేంద్ర ప్రభుత్వం సేవకేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణరాజ్ పేర్కొన్నారు.రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఆదికర్మయోగి సేవాకేంద్రాన్ని, కంట్రోల్ రూమ్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆది కర్మయోగి ప్రోగ్రాంద్వారా గిరిజన గ్రామాలలోని వివిధ రకాల సమస్యలు అదేవిధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఆది కర్మయోగి సేవా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈప్రాంతంలో ఎంపిక చేసిన 204 ఆది కర్మయోగి సేవా కేంద్రాలలో సమస్యలు ఐటీడీఏలో ఏర్పాటు చేసిన ఆదికర్మయోగి సేవ కేంద్రం ద్వారా మోనటరింగ్ చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా,మండల,సచివాలయాల స్థాయి ద్వారా గ్రామాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్లు అప్లోడ్ చేసే విధంగా ఆన్లైన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ,ఐటీడీఏ మేనేజర్ బి.రాజు, లీగల్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ స్వామి, కార్యాలయం సిబ్బంది రమణి, వేదవతి, జి.ఆనంద్, డి.రాజు, సత్యవతి, నాగభూషణం, కె.సోమిరెడ్డి, నరసింహా రావు, సాయిశిరీష, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన..




**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర విఆర్ఎల సంఘం పిలుపుమేరకు వీఆర్ఏల డిమాండ్ల కొరకు ధర్నా నిర్వహించడం జరుగుతు ందని వీఆర్ఏల సంఘ సభ్యులు తెలిపారు. ఈనెల 18. 19 తేదీలలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద అలాగే 20 న పెద్దాపురం ఆర్టీవో కార్యాలయం వద్ద 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేయుటకు రాష్ట్ర సంఘం పిలుపునివ్వడంతో మండల స్థాయిలో ఉన్న వీఆర్ఏ లందరూ స్థానిక తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాలు చేయడం జరుగుతుందన్నారు. తమ డిమాండ్లలు పే స్కేల్ అమలు చేయాలని జీతం పెంపు చేయాలని. అర్హులైన వీఆర్ఏలకు అటెండర్, వాచ్మెన్ డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలని. నామినీ వీఆర్ఏలకు విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించాలని అలాగే వీఆర్ఏల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నిరసనతో పాటు ధర్నాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ దాదాసాహెబ్ కొత్తపల్లి సత్తిబాబు. పొట్లాడ రమేష్. జాజి మొక్కలసత్యనారాయణ మండలంలో గల వీఆర్ఏలు అందరూ పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఎంపీడీవోగా రవికుమార్ వర్మ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా సిహెచ్ రవికుమార్ వర్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం వ్యవసాయాధికారిగా పనిచేసిన రవికుమార్ వర్మ పదోన్నతిపై ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలు మండల స్థాయిలోని అన్ని గ్రామాలలో సక్రమంగా అమలయేల చర్యలు చేపడతామన్నారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు ప్రజల సహకారంతో కృషిచేస్తామన్నారు.

## అయిన వాళ్లందరూ దూరం... ఇరుగుపొరుగు వాళ్లే ధైర్యం



**– అయిదుగురు పిల్లల తల్లి.. పట్టెడన్నానికే దిక్కులేని తల్లి**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఐదుగురు పిల్లలు ఉన్నప్పటికీ అనాధలా జీవచ్ఛవంగా బతుకుతున్న ఓ తల్లి వృధ ఆమె దైన్యస్థితి చూసిన అధికారులు ఇరుగుపొరుగు వారు జాలి పడుతున్నారు సాయపడటానికి ముందుకు వస్తున్నారు కానీ వారి కన్నా పిల్లలు మాత్రం ఆమెను పట్టించుకోకపోవడం చూసి ఇరుగుపొరుగువారు అవాక్కవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే తూర్పుగోదావరి జిల్లా పెరవలి గ్రామంలో నివసిస్తుండే చిన్నిమిల్లి నంగాలమ్మ అనే80 సంవత్సరాల వృద్ధురాలు ఆమెభర్త చిన్నమిల్లి నాగేశ్వరరావు చనిపోయిన తర్వాత ఆమె సంతానం అయిన నలుగురు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నప్పటికీ అనాధలాగా పాడు పడిన ఇంటిలో దైన్యస్థితిలో ఉండటం చూసిన పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయ భాస్కరరావును పిలిచి ఆమెను ఏదైనా ఒక వృద్ధాశ్రమంలో చేర్పించమని అడిగారు. స్థానిక వీఆర్వో సొంగరాజు లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావులు ఆ వృద్ధురాలు ఇంటికి వెళ్లి అక్కడ పరిస్థితులు చూసి చలించిపోయారు. ఆమెకు ఐదుగురు పిల్లలు ఉన్నారని ఉండ్రాజవరంలో ఇద్దరు ఆడపిల్లలు నివసిస్తూ ఉంటారని ఒక అబ్బాయి మోర్త అనే గ్రామంలో నివసిస్తూ ఉంటారని ఇద్దరు పిల్లలు విదేశాల్లో పని నిమిత్తం వెళ్లారని స్థానికులు తెలియజేశారు. ఆ వృద్ధురాలికి నాలుగు వేల రూపాయలు పెన్షన్ వస్తుందని ఆ పెన్షన్ సొమ్ము కూడా వాళ్ళ అబ్బాయి పట్టుకుని వెళ్లిపోతున్నాడని స్థానికులు తెలియజేశారు. ఆ వృద్ధురాలు ఉంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరి దిన స్థితిలో ఉండటం చూసి ఆమెను తణుకులో వృద్ధాశ్రమంలో జాయిన్ చేయడానికి ప్రయత్నించమని పెరవలి తహస్సిల్దార్ కే నిరంజన్ సూచన మేరకు తణుకులో సంధ్యజ్యోతి వృద్ధాశ్రమంలో జాయిన్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని వీఆర్వో సొంగ రాజు, పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కర రావులు తెలియజేశారు.

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసిన వీఆర్ఏలు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు వీఆర్ఏలు నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారానికి రెండవ రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా వీఆర్ఏలు పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, 20వ తేదిన పెద్దాపురం డివిజన్ పరిధిలో వీఆర్ఏల ధర్నా నిర్వహించడం జరుగుతుందని, వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ నాయకులు దువ్వాపు వీరబాబు, సుందరపల్లి రామలింగేశ్వరరావు, గంపల వీరబాబు, సాయి భువన్, నూకతట్టు వెంకటరమణ, గొర్ల సత్యవేణి, సుబ్బయమ్మ, షేక్ బీబీ, మండలంలోని పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు. రెండవ రోజు ధర్నాకు పెద్దాపురం వీఆర్వోల సంఘ అధ్యక్షులు వాకాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీఆర్వోలు అందరూ సంఘీభావం తెలిపారు.

## తంటికొండలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం




రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని తంటి కొండలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో వైద్యధికారి ఎం సతీష్ 136 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. అంటు వ్యాధులురాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల నెలసరి పరిశుభ్రత పై అవగాహన, తీసుకో వాల్సిన ఆహారం, యువత ఆరోగ్యం పై వైద్య అధికారిఅవగాహన కల్పించారు. హెచ్వి అప్పల నరస, ఎం ఎల్ హెచ్ పీ లు లక్ష్మణ్. సంపత్, రామారావు, ఏఎన్ఎంలు సూర్య కుమారి, చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్ నాని బాబు, ఆశ వర్కర్లు, అమ్మి రాజు, దుర్గా, చెల్లయ్యమ్మ, కుమారి, 104 డీఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు పాల్గొని సేవలు అందించారు.

## ఏలేశ్వరంలో భవానీల సందడి..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాలలో భాగంగా ఆకుల అప్పారావు దాసు గురు భవాని ఆధ్వర్యంలో పండూరి నరసింహమూర్తి తయారు చేసిన రథంలో అమ్మవారి ఊరేగింపు శుక్రవారం ఘనంగా జరిగింది. ఏలేశ్వరం గ్రామంలోని వీధులన్నీ భక్తి గీతాలతో, మంగళ వాయిద్యాలతో మార్మోగాయి. భవానీలు, అనేకమంది భక్తులు ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సిరి ఫుడ్స్ కృష్ణ మాట్లాడుతూ మన సనాతన ధర్మం, హిందూ సంప్రదాయం ఎప్పటికీ నిలిచి ఉండాలంటే ప్రతి ఒక్కరూ దానిని కాపాడాలన్నారు. ఆధ్యాత్మికత మనిషి జీవితానికి వెలుగునిస్తుందని. దానిని గౌరవిస్తూ ఆచరించడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులు అమ్మవారి నామస్మరణతో ఊరంతా మార్మోగించగా, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణం అలరారింది.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో సుస్థిర పదార్థాలు, సాంకేతికతల పై రెండవ అంతర్జాతీయ సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ సస్టైనబుల్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీపై రెండవ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు సెప్టెంబర్ 19, 20 తేదీల్లో హైబ్రిడ్ మోడ్‌లో (ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్) విధానంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎన్.ఐ.టి. సివిల్ విభాగం ప్రొఫెసర్ డా. ఆరిఫ్ అలీ పాల్గొన్న కార్యక్రమంలో డిప్యూటీ ప్రో–ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్ , ప్రో వైస్–ఛాన్సలర్లు డాక్టర్ ఎస్. రమాశ్రీ డాక్టర్ ఎ. రమేష్ మరియు డీన్ – ఆర్ & సి డాక్టర్ ఎ. శరవణన్ అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథి డాక్టర్ అరిఫ్ అలీ మాట్లాడుతూ సుస్థిర, తక్కువ కార్బన్ మరియు స్మార్ట్ మెటీరియల్స్ భవిష్యత్తు దిశపై ప్రధానంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కె.యశ్వంత్ మరియు డాక్టర్ బి. రామ్ మోహన్ రెడ్డి (హెడ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం) కూడా ప్రసంగించారు. సదస్సు ద్వారా పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు సుస్థిర నిర్మాణ పదార్థాలు, ఆధునిక పదార్థ శాస్త్రం, శక్తి సాంకేతికతలపై తమ ఆలోచనలు పంచుకునే చక్కటి వేదికగా నిలిచింది అని సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# తమ సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏల ధర్నా



పిఠాపురం, మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు తహశీల్దార్ కార్యాలయం చేపట్టిన ధర్నా శుక్రవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అప్పలస్వామి, రాజరత్నం మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారంలో భాగంగా రెండు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

తమకు పే స్కేలు అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో, అటెండర్, వాచ్ మ్యాన్, డ్రైవర్లుగా ప్రమోషన్స్ కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి శనివారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా ఉందని అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి సత్తియ్య, కె.తమ్మారావు, నీలం సూర్యనారాయణ, వేమగిరి తాతారావు, కొమ్ముకూరి శేషా రత్నం, గోపాన అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందిన యువకులకు ఘన సత్కారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం కాపవరం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన గ్రామానికి చెందిన యువకులకు ఘన సత్కార కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం మండల విద్యా శాఖధికారులు వై శివరామ కృష్ణ, పి పుల్లయ్య, గ్రామ నాయకులు, ఎస్ఎంసి సభ్యులు ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన పురం అరుణ్ కుమార్ (ఎస్ జి టి) ఉపాధ్యాయుడుగా, రాగం రాజ్ కుమార్ (సివిల్ కానిస్టేబుల్)గా, పోలవరపు అజయ్ (ఏఎస్పీ కానిస్టేబుల్)గా ఉద్యోగాలు పొందగా వారిని ఈ సందర్భంగా సత్కరించి అభినందించారు.

రానున్న రోజుల్లో మీరు గ్రామానికి అవసరమైన సేవలు అందించాలని గ్రామ నాయ కులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాధవరావు, హెచ్ఎం వెంకన్న బాబు, ఉపాధ్యాయులు ఆశాలత, దుర్గాదేవి, చిన్ని, ఎస్ ఎం సి చైర్మన్ రత్నరాజు, గ్రామ నాయకులు అర్జున్, సుధాకర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు 24 మంది ఎంపిక



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఆర్ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆర్చరీ బాలబాలికల ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎంపికలు పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి. కేశవరావు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలమూలల నుండి 95 మంది బాలబాలికల ఆర్చర్స్ , పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, మాజీ సెక్రెటరీ శివరామకృష్ణ పర్యవేక్షించారు. ఈ ఎంపికలకు న్యాయ నిర్ణయాలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పి. లక్ష్మణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి. ఇమాన్యుయల్ మరియు కే. చిన్నబ్బాయి వ్యవహరించారు. ఎంపికైన ఆర్చర్స్ త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 19 ఆర్చరీ పోటీల్లో మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పాల్గొంటారని తెలిపారు.

# బాణసంచా దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో హోల్ సేల్ బాణసంచా దుకాణాలను రావులపాలెం రూరల్ సి.ఐ విద్యాసాగర్ కొత్తపేట ఎస్సై సురేంద్రతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేసారు. రానున్న దీపావళి నేపథ్యంలో బాణసంచా తయారు విక్రయ కేంద్రాల్లో నియమనిబంధనలను, ఫైర్ సేఫ్టీలను పరిశీలించారు.నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినా పరిమితికి మించి నిల్వలు చేసిన,చట్టవ్య తిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు సి.ఐ హెచ్చరించారు.

# కడింపాడు, పి.వేమవరం అంగన్వాడిలో పోషణ మహా మాసోత్సవాలు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కడింపాడు, పిట్టల వేమవరం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో సెప్టెంబర్ 19వ తేదీ శుక్రవారం పోషణ మహా మాసోత్సవాలు కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబరు– 17వ తేదీ నుండి అక్టోబరు 16 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు, చిన్నారులకు ఏవిధమైన ఆహారం అందించాలనే విషయాలు తెలియజేస్తామని పోషకాహారాలు అందిస్తామని అంగన్వాడీ టీచర్ మాలతి అన్నారు. ఈ కార్యక్రమంలో ములగాకు యొక్క విశిష్టత తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు వద్ద మునగ చెట్లు పెంచుకునే విధంగా సూచనలు అందించారు. స్థూలకాయం నివారణ, శిశు, చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు, బాల్యదశ సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మల్లేపల్లిలో స్వస్త్ నారి – స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం గండేపల్లి వైద్యాధికారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. డాక్టర్ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ,క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించుకోవాలని,పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీ నందు రక్తహీనత,గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, సిహెచ్ఓ శర్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయం



కొత్తపేట, మేజర్ న్యూస్ : కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయం అందించారు.వివరాల్లోకి వెళ్తే అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన గుత్తుల గీత భువనేశ్వరి(11) అనే చిన్నారి బోన్ మ్యారో మరియు కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నది.సుమారుగా ఆ పాప చికిత్సకు 20 లక్షలు వరకు ఖర్చు అవ్వుతుందని వైద్యులు తెలియజేశారు.విషయం తెలుసుకున్న కామన్ మెన్ సేవాదళ్ టీమ్ సభ్యులు రూ.పది వేల ఆర్థిక సాయం అందించారు.ఎవరైనా దాతలు ముందు కొచ్చి పాప వైద్య చికిత్సకు ఆర్థిక సహాయసహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్ , సానబోయిన హరిబాబు, ఇళ్ల పల్లంశెట్టి, బొక్కా పల్లంశెట్టి, గుత్తుల నాగబాబు,అప్పారి మహేష్, చప్పిడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణ దారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండలం పరిధిలో ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రుల మహోత్సవాలు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెలిగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఖండవల్లి నారాయణా చార్యులు (నాని) మాట్లాడుతూ దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీ ఏడాది అమ్మవారి నవరాత్రులను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 22 నుండి దసరా ఉత్సవాలు మొదలై అక్టోబర్ 2 వరకు దేవీ నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజుకో అవతారరూపంలో అమ్మవార్లు దర్శనమిస్తారు, ప్రతీ రోజు అమ్మవార్లకు ప్రత్యేకంగా విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రుల్లో భక్తులు, మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొని శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకుని దివ్య ఆశీస్సులు అనుగ్రహం పొందాలన్నారు.

# దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్...

**- ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ... దస్తావేజు లేఖర్లు స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు దస్తావేజు లేఖర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం వారు ఇటీవల ప్రవేశ పెట్టిన లోపభుయిష్టమైన 2.0 విధానం వలన ప్రజలకు దస్తావేజు లేఖర్లుకు విపరీతమైన అసౌకర్యం కలుగుతుందని, ఒ.టి.పి.లు బహిర్గతం చేయడానికి ప్రజలు సంకోచించుచున్నారని, ఆటో మ్యూటేషన్ సిస్టమ్ చాలా మంచిదే కానీ డిపార్టుమెంటులో సమన్వయ లోపం వలన చాలా యిబ్బందులు వస్తున్నాయన్నారు. పి.డి.ఇ. విధానానికి మేము వ్యతిరేఖం కాదని, కానీ అందలి లోపాలను సరిదిద్దాలని కోరుచున్నామన్నారు. తమ యూనియన్ పిలుపుమేరకు ప్రజలకు అవగాహన కలిపించేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 19, 20 తేదీలలో రెండు రోజులపాటు పెన్ డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కావున ప్రజలు కస్టమర్ దేవుళ్ళు సహకరించవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు యాదాల పాపారావు, వెలుగుల సూర్య ప్రకాశరావు, లోవ ప్రసాద్, పసుపులేటి సత్యనారాయణ, అవసరాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పాటుపడదాం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంత హానికరమో తెలుసుకొని ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పాటుపడాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ పేర్కొన్నారు.

శుక్రవారం సాయంత్రం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై, స్వచ్ఛత అవశ్యకత పై నినాదాల పోటీ, పోస్టర్ ప్రెజెంటేషన్, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ కు ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి ఆర్ ఎస్ శివకుమార్, టి ఎస్ పద్మావతి, వి.దుర్గాప్రసాద్,ఆర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు అపోలో ఆసుపత్రి, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో గర్ల్స్ స్టూడెంట్స్ కోసం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డా. పీ. అనుష విద్యార్థినులకు క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో–చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.డి.కిశోర్ విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని డా. బి.హెచ్.వి.ఎస్. వరప్రసాద్ సమన్వయం చేయగా, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఐ.వి. వీరాంజనేయులు మరియు బి.రాంబాబు, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థులలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో క్యాన్సర్ పట్ల అవగాహన కలిగించడంలో డా.అనుష వ్యక్తిగతంగా విద్యార్థినులతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

## మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు నిరసన దీక్ష



గండేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గండేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలో పనిచేస్తున్న వీఆర్ఏలు దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు స్కేల్ ప్రమోట్ చేయాలి, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలు గాను అటెండర్ , మరియు వాచ్మెన్, డ్రైవర్ల గాను ప్రమోట్ చేయాలని,నామిని వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలి అని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లు నెరవేర్చాలని లేనిపక్షంలో ఈ దీక్షల్లో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎల్ సంఘం అధ్యక్షులు సాదే శ్రీనివాస్ సెక్రటరీ అమీర్ భాష మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు మద్దతు తెలిపారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రక్త నిర్ధారణ పరీక్షలు





కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గలఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఉచితంగా రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో రక్తం దొరకడం క్లిష్టమవుతుంది. ప్రస్తుతం ప్రజలలో రక్తహీనత వలన రక్తదాతల సంఖ్య కూడా అధికమవుతుందని అన్నారు. ఆదిత్య మహిళ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ రోటరీ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో తమ కళాశాలలో చేరిన ప్రధమ సంవత్సరం విద్యార్థినులకు ఉచితంగా రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు సుమారుగా 700 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ రక్తవర్గాలను తెలుసుకున్నారని, అత్యవసర పరిస్థితులలో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, అసిస్టెంట్ కుమారి నవ్య, ఫిజికల డైరెక్టర్ యన్ సత్యవతి, వాలంటీర్లను మరియు విద్యార్థినులను అభినందించారు.

## మత్తుర మూవీ విజయోత్సవ సంబరాలు

**- సినీ నటులు కల్కిని సత్కరించిన ఆయన స్నేహితులు**



**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** శుక్రవారం విడుదలైన మత్తుర మూవీ విజయం సాధించినందుకు గాను ఆ సినిమాలో సీఐ క్యారెక్టర్ చేసిన కల్కి పేరూరికి ఆయన స్నేహితులు ఉప్పాడలో ఉన్న హెల్త్ ప్లస్ ఫార్మసీ వద్ద ఘనంగా సత్కరించి, భారీ కేక్ కట్ చేశారు.ఈసందర్భంగా సినీ నటులు కల్కి మాట్లాడుతూ. తనకు ఈ సినిమాలో అవకాశమిచ్చిన డైరెక్టర్ చలపతి పువ్వలకు, కోపడ్యూసర్ శ్రీనివాస్ పేరుపురెడ్డి, ప్రొడ్యూసర్ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గంగాధర్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# అత్యాచారానికి గురైన బాధితురాలు కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలి



**- పిడిఎస్‌యు (విజృంభణ) డిమాండ్**

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** గోకవరంలో గత పది రోజుల క్రితం పదహారేళ్ల అమ్మాయిపై అత్యాచారం జరిగిన విషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగా అమ్మాయి కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం నాడు గోకవరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు విజృంభణ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి ఈ రిపోర్టు ఉన్నత అధికారుల దృష్టిలో పెడతామని అన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి ఘటనలు జరిగడం చాలా దుర్మార్గం,బాధాకరం, అవమానకరం కాబట్టి అన్ని విధాల ప్రభుత్వం బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఒక దళిత మైనర్ అమ్మాయిపై అత్యాచారం జరిగితే ఓట్లు వేసి గెలిపించుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆ కుటుంబానికి భరోసా కల్పించకపోవడం, పరామర్శించకపోవడం చాలా దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే గారు,అలాగే జిల్లా కలెక్టర్ వారు స్పందించి వారి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం. రెండు ఎకరాల పొలం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత,తల్లిదండ్రులు, బంధువులు గంగ, రాజు, స్వర్ణలత, వెంకట్, గణేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసిడబ్ల్యూఓగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి (ఇన్‌చార్జి)గా పి.రామకృష్ణ శుక్రవారం పెద్దాపురం ఎబిసిడబ్ల్యూఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎబిసిడబ్ల్యూఓగా విధులు నిర్వహించిన ఆకుల సూరిబాబు బదిలిపై భీమవరం డిడబ్ల్యుసి డబ్ల్యూఓ & ఇఓగా వెళ్ళడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను హెచ్‌డబ్ల్యూఓలు పి.వి.ఆర్.చాముం డేశ్వరి, సింహాచలం, కార్యాలయ సిబ్బంది సతీష్ కుమార్, రమేష్‌లు మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందించిన వారిలో ఉన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

**- తహశీల్దార్ వెంకటలక్ష్మీ**







**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ అన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో స్థానిక వీఆర్వో నందూరు ప్రకాశరావు స్వగృహం నందు భాద్రపద మాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని లలిత సహస్ర నామం, విష్ణు సహస్రనామం కార్యక్రమాలు గీతా యువజన సంఘం (కాండ్రకోట) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివరామ బాలభక్త భజన సమా జం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, గీతా యువజన సంఘం సభ్యులు నేతి వీరభద్రరావు, తాటికొండ వెంకటేశ్వరరావు, ఎలి శెట్టి కామ రాజు, ఒబిలిశెట్టి నాగభూషణం, గంటా పాపరాజు, తుమ్మూరు రాజా, మరియు మహిళా సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతీఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**- ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతీఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పెద్దాపురం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిరుపతి గ్రామంలో సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వస్థ నారీ - స్వస్తక్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పులిమేరు పిహెచ్‌సి వైద్యులు డా.శ్రావణి పర్యవేక్షణలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను ఎంపిడిఓ పరిశీలించారు. దీనిలో భాగంగా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ తెలిపారు. దీనిలో భాగంగా మర్లావ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు డా.చంద్రకిరణ్‌బాబు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ నందు గర్భిణీలకు, మహిళలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పోషణ మహోత్సవ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పిఠాపురం ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ స్వశక్తి అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళల సద్వినియోగం చేసుకోవాలని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత కోరారు. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే ప్రత్యేక వైద్య శిబిరాన్ని డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న పర్యవేక్షణలో... పిఠాపురం హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్. సుజాత మరియు హాస్పిటల్ అలాట్మెంట్ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య భద్రత ప్రమాణాలు పాటించాలని, మహిళలకు పోషకాహార సలహాలు, గుండె జబ్బులు, మధుమేహం, నోటి, గర్భాశయ క్యాన్సర్స్ వంటి వాటికి అవసరమైన నిర్ధారణ పరీక్షలతో పాటుగా మరికొన్ని వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలచే ప్రత్యేక ప్రమాణం చేయించారు. మహిళలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, బిజెపి నాయకులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రై డే పాటిస్తే వ్యాధులు దూరం

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్.పూజా**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పరిసరాల్లో నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని ఫ్రైడే డ్రైడే రోజున నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్ట వచ్చునని వైద్యాధికారి ఎన్ పూజా అన్నారు. జగ్గంపేటలో పంచాయతీ కార్యదర్శి జి.శివ ఆధ్వర్యంలో దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వంటివి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించడానికి ఉద్దేశించి వివరించడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ఖాళీ డబ్బాలు, పూలకుండీలు, ఇతర వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎస్ పి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వైద్య,ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాటిపర్తిలో డిప్యూటి ఎంపిడిఓ పర్యటన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తాటిపర్తి, చంద్రమాంపల్లి గ్రామాలలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి శుక్రవారం పారిశుద్య పనుల నిర్వహణను పరిశీలించారు. దీనిలో భాగంగా తడిచెత్త, పొడిచెత్త సేకరణను, దీనిలో భాగంగా ఎస్‌డబ్ల్యూపి షెడ్‌లను పరిశీలించి, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఐవిఆర్ఎస్ కాల్స్‌పై మరియు పారిశుద్యంపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు షావలి, తేజ, పారిశుద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు...



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మెరుగైన వైద్యసేవలు అందించడం ద్వారా దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్యం స్వస్థనారి సశక్త్ పరివార్ అసియన్ రూపొందించిందని కొత్తపేట ఐసిడిఎస్ సీడీపీవో ఏ.గజలక్ష్మి అన్నారు.స్థానిక సచివాలయం-3 నందు పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ఫుడ్ ఎగ్జిబిషన్ మరియు గర్భిణీ స్త్రీలకు సీమంతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబ నిర్మాణానికి కీలకమని అన్నారు. ఈ అభియన్ ద్వారా మహిళల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం,పోషకాహారంపై శ్రద్ధ చూపించడం కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన వాతావరతాన్ని ఏర్పరుచు కోవడమే ప్రధాన ఉద్దేశమని ఐసిడిఎస్ సీడీపీవో అన్నారు.ఈ కార్యక్రవ ంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ఉపసర్పంచ్ విళ్ళమారుతి ప్రసాద్,బిజెపి నాయకులు పాలూరి సత్యానంద,వార్డు మెంబర్ కడలి భీమేశ్వరరావు,తెదేపా నాయకులు మిద్దే ఆదినారాయణ,బీర ఇస్సాకు,పాలూరి జయ ప్రకాష్,కోటిపల్లి దామోదర్,మద్దెంశెట్టి శ్రీనివాస్,కంఠంశెట్టి శ్రీనివాసరావు,పెన్నాడ నారాయణరావు,శ్రీఘకొళ్లపు రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బేగం, అంగన్ వాడి వర్కర్స్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.